
# అడల్ట్స్ ఓన్లీ కథ



# మంచెకాడ పడక

కార్తీకమాసం.

భోలాశంకరుడు కార్తీక మాసాన్ని ప్రత్యేకంగా ఎంచుకోవడానికి కారణం ఇందులో ఆహ్లాదమేనేమో! 'చీకటి పడిపోతుంది, గూళ్ళు చేర'మంటూ కిచ కిచలాడుతూ గమ్యానికెగిరిపోయే రకరకాల పక్షులు కళ్ళముందునుంచే తుర్రుమంటున్నాయి. బాలభానుడిగా పైకెదిగి తన ప్రతాపం చూపి, పనుల్లో మునిగిన పల్లెపడుచుల జవసత్వం క్షీణించడం గమనించి జాలిపడి, కరిగిపోతున్నట్టుగా సూర్యుడు కిందికి జారిపోతుంటే- అదను చూసి దాడి చేసి శత్రువులా చలిగాలి హోరుమంటూ వచ్చి, అమాంతంగా వాతావరణంలోని వెచ్చదనాన్ని ఆక్రమింపచేసుకుంటుంటే- వద్దు వద్దంటూనే చలిగాలి కౌగిల్లో నలిగిపోయి తన గుణాల్ని మర్చిపోయి తనూ ఆసాంతం చల్లగా మారిపోయే వేళ అది.



దున్నడంతో మొదలైన వ్యవసాయ పనులు ఈ మాసాంతానికి కోతలు, కట్టేతలతో ఏ సాగుదారుడికి ఎంత మిగులో లెక్క చెప్పే చిట్టాపద్దులు ప్రతి ఒక్కరి ముఖాన్నీ విరబూయిస్తాయి. అందుకే పల్లెటూర్లు, అక్కడ జీవనం, వాతావరణం, ప్రకృతి అంతిష్టం శశికి.

చూడ్డానికి గంభీరంగా పుష్టిగా ఉన్నా సాత్విక మనిషి శశి. ఎవరితోనూ గొడవపెట్టుకోడు. సాధ్యమైనంత వరకు నవ్వుతూ నవ్విస్తూ జీవితాన్ని ఆస్వాదించాలంటాడు. డిగ్రీ పాసయినా, ఇంట్లో పై చదువులు చదివిస్తామన్నా వద్దని పొలం పనులు చూసుకుంటున్నాడు.

ఎండి నిండై వంగిపోతున్న వరి మొదళ్ళని అలవోకగా గుప్పెట్లో బిగించి, చకచకా కోసేస్తున్న కూలోళ్ళని చూస్తూ ''ఇంక చాలు. వచ్చెయ్యండి'' అని కేకేశాడు గట్టుమీద కూర్చున్న శశి.

అంతమటుకు కోసి, పనల్ని పడుకోబెట్టి గట్టెక్కారు కూలీలు. పొలానికి ఈశాన్య దిక్కున్న మోటారు పంపుసెట్ ఆన్ చేశాడు శశి. కూలీలందరూ వచ్చి కాళ్ళూ చేతులు ముఖాలు కడుక్కున్నారు.

శశి ఆత్రంగా వాచీ చూసుకుంటూ 'ఇదింకా రాదేంటి?' అనుకున్నాడు.

**బి. గీతిక**

నూరేళ్ళాయుష్షు పోసుకుంటూ ''బావా!'' అంటూ వచ్చింది సంధ్య.

''ఏంటింతాలశ్యం?'' అన్నాడు శశి చిరాగ్గా.

శశి భోజనం చేసిన క్యారేజి తీసుకుని, కూలో

ళ్ళకి డబ్బులు తెస్తానని మధ్యాహ్నమనగా ఇంటికి వెళ్ళింది సంధ్య. దరిదాపు ఆరు అవ్వస్తున్నా ఇంకా రాలేదేమిటా అని శశి కోపం. అదీకాక ఆ కోత పనులు జరుగుతున్న పొలం సంధ్యా వాళ్ళదే. సంధ్యకు- అమ్మ, మేనమామ కుటుంబం తప్ప ఎవరూ లేరు. పొలం పనులు వాళ్ళమ్మ చూసుకుంటానన్నా ఒప్పుకోదు సంధ్య. ''నువ్వు ఇంటిపనులు చూసుకో. నీకెందుకివన్నీ'' అంటుంది. తండ్రి పోయాక ఎక్కువగా శశివాళ్ళే సంధ్యవాళ్ళ పొలం చూస్తున్నారు. ఇద్దరి పొలాలు కూడా ప్రక్కప్రక్కనే.

''బయల్దేరబోతుంటే బాగా నిద్ర వచ్చింది. కొంచెంసేపు పడుకుని వచ్చేద్దామనుకున్నాను. అమ్మేమో మీ ఇంటికెళ్ళింది. నాకు మెలకువ వచ్చేసరికి ఈ వేళైంది'' అంటూ నిదానంగా డబ్బులతని చేతికిచ్చింది సంధ్య.

''మొద్దు మొహమా. పని మర్చిపోయి నిద్రపోవడమేనా..ఇటివ్వు'' అని ఆ డబ్బులందుకున్నాడు శశి.

ఎవరికివ్వాల్సినవి వాళ్ళకి లెక్క చూసి ఇచ్చేసి మిగిలినవి పట్టుకుని ''సంధ్యా'' అని పిలిచాడు శశి. బదులు రాలేదు. చుట్టూ చూశాడు. ఎక్కడా కన్పించలేదు. అప్పటికే చీకటి పడిపోతోంది. 'ఎక్కడికెళ్ళిందీ' అనుకుంటూ పరిశీలనగా మళ్ళీ చూశాడు.

దూరంగా అటువైపు గట్టుమీదున్న మామిడి చెట్టుక్రింద కూర్చుని కనిపించింది. డబ్బులు జేబులో పెట్టుకుంటూ గబగబా అటు నడిచాడు శశి.

మెల్లగా ఆమెను సమీపించి భుజం మీద చెయ్యేస్తూ ''ఏయ్..ఇక్కడ కూర్చున్నావేంటి?'' అన్నాడు లాలనగా.

ఏం మాట్లాడకుండా కోపంగా చూసిందతని వంక.

మోకాళ్ళ మీద కూర్చుంటూ, ''అమ్మగారికి కోపం వచ్చినట్లుంది'' అన్నాడు.

''మాకెందుకండీ కోపాలు. మీలా పౌరుషం ఉండేవాళ్ళకి వస్తాయిగానీ. ఏదో ఎండలో అంత దూరం నడిచి వెళ్ళిన అలసటతో పడుకున్నాను. ఐనా పనయ్యేసరికి వచ్చేశాను కదా. దానికి మొద్దుమొహం, నిద్రమొహం అని తిట్టాలా?'' అంటూ బిగ్గరగా ఏడ్చేసింది.

'నిజమే. ఇక్కడ్నుంచి ఇల్లు చాలా దూరం. ఏం చేసిందని..పాపం..అంతమంది ముందు అలా విసుక్కుంటే బాధనిపించదూ మరి' అనుకుని. ''అదికాదే..వాళ్ళు పక్కూరి నుంచి వచ్చారు. అసలే కోతలకి మనుషులు దొరకట్లేదు. ఈరోజు ఇంకా పనవలేదు. ఇంకో రెండ్రోజులన్నా పడ్తుంది మీ పొలం అవడానికి. ఇప్పుడు ఇలా ఆలశ్యం చేస్తే రేపొస్తారా వాళ్ళు. అందులోనూ ఇంత చీకట్లో గట్లమీంచి వెళ్ళాలి వాళ్ళు. నువ్వేమో నిద్రపోయానని తాపీగా చెప్తున్నావ్. ఆలోచించు. ఈ పరిస్థితిలో నీకు మాత్రం కోపం రాదూ'' అంటూ బుగ్గలు, తల నిమురుతూ కళ్ళు తుడిచాడు.

ఒప్పుకుంటున్నట్లు అలాగే అతని వంక చూసింది సంధ్య. అసలే పెద్దకళ్ళు. అలాగే చూస్తుంటే ఇంకా పెద్దగా గమ్మత్తుగా తోచాయి శశికి.

ఆప్యాయంగా వంగి కళ్ళమీద ముద్దుపెట్టుకున్నాడు.

నడుమును చుట్టుకున్న ఓణీకి పోటీగా రెండు చేతుల్నీ నడుముకు పెనేసి దగ్గరకు లాక్కుని పెదవులపై ముద్దుపెట్టుకుంటూ కింది పెదవిని పళ్ళతో సున్నితంగా కొరకబోయాడు శశి.

అంతే..హఠాత్తుగా అతన్ని తోసేసి, ''ఇదుగో బావా..ఇలాంటి చిలక్కొట్టుడు పనులే వద్దంది. అమ్మ ఈరోజు మీ ఇంటికి ఎందుకెళ్ళిందో తెలుసా..'' అని ఓ క్షణం ఆగి, ''మన పెళ్ళి ముహూర్తం కోసం'' అంది సిగ్గుగా తలదించుకుని.

''ఏయ్..నిజమేనా?'' అన్నాడు ఆనందంగా.

''ఒట్టు..'' అంటూ అతని తలమీద చెయ్యి వేసింది.

''మరి అడ్డేంటి'' అని రెండు చేతుల్తో ఇంకా గట్టిగా హత్తుకున్నాడు శశి.

''అబ్బ..వదులు బావా..ఇలా అయితే నీతో మాట్లాడను. మనమిలా తొందరపడడం తప్పు. అబ్బా..వదలమని చెప్తున్నానా'' అంటూ అతన్నుంచి దూరం జరిగింది సంధ్య.

మనసులో 'మొద్దు' అనుకుంటూ లేచాడు. వెళ్ళి రోడ్డు ప్రక్క ఆపి ఉంచిన బండిని స్టార్ట్ చేశాడు. వచ్చి వెనకాల కూర్చుంది సంధ్య.

ఆమె అంటీ ముట్టనట్టు కూర్చోవడం చూసి, ''మేమేమీ అంటరానోళ్ళం కాదు'' అన్నాడు వెనక్కు చూస్తూ.


''ఛీ..నీకసలు సిగ్గులేదు'' అని అతని భుజం మీద చెయ్యేసి పట్టుకుంది.

మనసులోనే నవ్వుకున్నాడు శశి.

ఆమెను వాళ్ళింట్లో దించి, మిగిలిన డబ్బులు ఇచ్చి వెళ్ళిపోబోతుంటే ''బాబూ..శశీ! ఓసారి లోనకు రా'' అని గుమ్మంలోంచి పిలిచింది సంధ్యా వాళ్ళమ్మ లక్ష్మమ్మ.

## మంచి కోడలు

**కొన్ని అవకాశాలు పదిమందికీ గుర్తుండిపోతాయి. ఇప్పుడు ప్రియాంకాచోప్రా గ్లామర్‌కి ప్రాధాన్యం ఇస్తూనే మంచి కుటుంబ కథా చిత్రంలో నటిస్తోంది. రాకేష్‌రోషన్ నిర్మిస్తున్న క్రిష్ చిత్రంలో ప్రియాంకా చిన్నకోడలిగా నటిస్తోంది. అయితే ముందుగా ఈ చిత్రంలో నటించే అవకాశం ఐశ్వర్యారాయ్‌కి వచ్చింది. ఆమె తనకు డేట్స్ లేవని చెప్పడంతో ఇక ప్రియాంకాచోప్రాని ఎంపికచేశారు. ప్రీతీష్‌నందీ కమ్యూనికేషన్స్ పతాకంపై తయారవుతున్న ఈ చిత్రం ప్రియాంకాకి మంచి పేరు తెస్తుందంటున్నారు.**



బండి స్టాండేసి లోపలికి నడిచాడు శశి.

గదిలో ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. ప్లేట్లో రెండు సున్నుండలు తెచ్చి, ఎదురుగా స్టూలు మీద పెట్టింది లక్ష్మమ్మ.

ఒకటి తీసుకుంటూ ''ఏంటత్తయ్యా..ఏమైనా మాట్లాడాలా?'' అని అడిగాడు.

## జీవకారుణ్యం

**సృష్టిలో ఎన్నో ఉన్నాయి. అందులో విచక్షణ, జ్ఞానం కలిగిన మానవుడు వాటికి హాని చేయకూడదు అంటోంది ఈషాడియోల్. షూటింగ్స్ లేనప్పుడు పార్కులకి, జూలకి తిరిగే ఈషా జీవహింస వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి తనవంతు సాయం చేస్తానంటోంది. 'ఈరోజుల్లో హింస ప్రతిచోట పెరిగిపోయింది. మనతో పాటు ఇక్కడ ఉన్న ఇతర జంతువుల్ని, ప్రాణుల్ని వాటి మానాన వాటిని వదిలేయాలి. వాటికి హాని తలపెట్టకూడదు' అని వ్యాఖ్యానిస్తోంది హేమ తనయ.**

''మధ్యాహ్నం మనింటికి వచ్చాను బాబూ. పంతులుగారు రేపు మాఘమాసానికి ముహూర్తం పెట్టారు. ఓసారి నీ అభిప్రాయం కనుక్కుందామని... మీ మామయ్య ఉండి ఉంటే... అన్నీ ఆయనే'' అని మధ్యలో ఆపేసిందావిడ.

ఆపాటికే ఆమె కళ్ళు చెమ్మగిల్లడం గమనించాడు శశి.

''అదేంటత్తయ్యా..అలా కొత్తగా అడుగుతున్నావ్. చిన్నప్పట్నుంచీ సంధ్య అంటే నాకెంతిష్టమో నీకు తెలీదా. మామయ్య లేని లోటు ఎవరూ పూడ్చలేనిది. కానీ..సంధ్యకు ఏ లోటూ రానీయను. ఈ విషయంలో నువ్వు నిశ్చింతగా ఉండు. దాని గురించి అసలు ఆలోచించకు. కోత పని సగం కూడా అవలేదీరోజు. నేను రాత్రికి మా ధాన్యం బస్తాలకు కాపలా కోసం పొలం వెళ్తున్నాను. మొన్న మంచె వేయించాగా. రాత్రికి దాని మీద పడుకుంటాను. వీలైతే రేపు నువ్వోసారి పొలానికి రా'' అన్నాడు.

''ఆ దెయ్యం రానిస్తుందా బాబూ'' అంది కళ్ళు తుడుచుకుంటూ.

''పోనీలే. అదైనా నీ కోసమేగా చెప్పేది. దానికైనా నువ్వు తప్ప ఎవరున్నారు. ఇంకా చిన్నతనం పోలేదు దానికి'' అన్నాడు.

అతను పలికిన మాటలు, మరదలి మీదున్న ప్రేమ చూసి గుండె నిండిపోయింది లక్ష్మమ్మకి.

''నేను వెళ్ళొస్తానత్తయ్యా'' అని లేచి, బండి స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు శశి.

అప్పటివరకు గుమ్మం వెనకాల నుంచుని ఉన్న సంధ్య..అతను వెనక్కు తిరుగుతాడేమోనని గుమ్మంలోంచి వసారాలోకి వచ్చింది. శశి-అలా వెళ్ళిపోవడం చూసి 'ఎంత బింకమో దొరగారికి' అని మూతి ముడుచుకుని, అంతలోనే అతని మాటలు, తనంటే ఉన్న ఇష్టం గుర్తొచ్చి మురిపెంగా నవ్వుకుంది.

★ ★ ★



రాత్రినుంచీ ఆకాశం మబ్బేసింది.

'వర్షం పడితేనో..' శశిగుండె గుభేలుమంది.

తెల్లవారబోతుంటే దుప్పటి, రగ్గుల్ని మడతేసి గడ్డి కింద పెట్టి మంచె మీంచి దిగాడు శశి. సబ్బుతో పంపుసెట్ దగ్గర ముఖం కడుక్కుంటూ..'ఇప్పటివరకూ పర్లేదు. ఈ రోజు గానీ వర్షం పడిందా...ఇన్ని రోజుల శ్రమంతా వృథా. సంధ్య పెళ్ళికి ఈ డబ్బుమీదే ఆధారపడింది అత్తయ్య. ఎలాగైనా ఈరోజు కట్టేత కూడా కానిచ్చెయ్యాలి' అనుకుంటూ బండెక్కి రివ్వున ఇంటికి దూసుకుపోయాడు.

ఇంటికి వెళ్ళీ వెళ్ళగానే పనులన్నీ కానిచ్చేసుకుని లుంగీ కట్టుకున్నాడు. అతని హడావుడి చూసి కంగారుపడిపోయారు వాళ్ళ అమ్మా, నాన్న.

గబ గబా కొంచెం అన్నం తిని, ''వర్షం పడేలా వుంది. ఈ రోజంతా అత్తయ్యాళ్ళ పొలంలోనే ఉంటాను. భోజనం అక్కడే చేస్తాను. ఇప్పుడు గనక పంట చేతికి రాకపోతే అత్తయ్య తట్టుకోలేదు. ఈ పూట నేనూ కోతలోకి దిగుతాను. సాయంత్రం లేటయితే కంగారుపడకండి'' అనేసి సంధ్యా వాళ్ళింటి వైపు బండి తిప్పాడు.

సంధ్యను కూడా పనికి బయల్దేరదీయించాడు. కూలీల్ని మాట్లాడుకుని ఉదయం ఆరున్నర అయ్యీ అవకముందే పని మొదలుపెట్టేశారు.

మధ్యాహ్నం శశికి సంధ్యకు భోజనం తెచ్చింది లక్ష్మమ్మ.

పని అలవాటు లేకపోయినా శశి, సంధ్యలు చలాకీగా పనిలో నిమగ్నమవడం చూసి ఒకింత బాధపడినా, నిశ్చింతగా ఫీలయిందావిడ.

ఒంటి గంటవుతుంటే అందరూ ఒక అరగంటపాటూ ఆపి, భోజనాలు కానిచ్చారు.

అప్పటికే చాలావంతు పనయిపోయింది.

లక్ష్మమ్మే- శశి సంధ్యలకు అన్నం కలిపి తినిపించింది. ''చీకటి పడితే జాగ్రత్త'' అని బోలెడు జాగ్రత్తలు చెప్పి, క్యారేజి తీసుకుని వెళ్ళిపోయింది లక్ష్మమ్మ.

మరో రెండు గంటలకు కోత పని అయిపోయింది. వాళ్ళనే కట్టేతకూ మాట్లాడేసి, అదీ మొదలుపెట్టాడు శశి.

సంధ్య కూడా పనల్ని అందించసాగింది.

ఇంకా ఆకాశం మబ్బుగానే ఉంది.

అయిదు అవుతుండగానే చలి మొదలుపెట్టేసింది. అందరిలో కమ్ముతున్న నీరసం చూసి- ఉండి ఉండీ జోకులేసి నవ్వించసాగాడు శశి. అతను మాట్లాడుతుంటే ఆ మాటలకు నవ్వుకుంటూ కూలీలు ఇంకా హుషారుగా పని చేస్తున్నారు.

ఏమయితేనేం ఏడవుతుండగా పని ముగిసింది.

గుండె నిండుగా ఊపిరి పీల్చుకుని అందరికీ మాట్లాడుకున్న దానికంటే పది రూపాయలు ఎక్కువే ఇచ్చాడు శశి.

వాళ్ళు కూడా అన్నీ సర్దుకుని కృతజ్ఞతాభావంతో వెళ్ళిపోయారు.

ఇక సంధ్య, శశిలు మిగిలారు.

కార్తీక మాసపు చలి, మబ్బు కమ్మిన ఆకాశపు పొగమంచు, రివ్వున వీచే గాలి, వీటికి తోడు ఉదయంనుంచీ అలవాటు లేని పనివల్ల వచ్చిన అలసట-మొత్తానికి ఇద్దరికీ విశ్రాంతి కావాలనిపిస్తుంది.

''పద ముఖం కడుక్కుందాం'' అంటూ మోటార్ ఆన్ చేశాడు శశి.

ఇద్దరూ సబ్బుతో ముఖాలు కడుక్కుని, కొన్ని నీళ్ళు తాగారు.

ఓణీతో ముఖం తుడుచుకుంటూ ''బయల్దేరదామా..'' అంది సంధ్య.

అప్పటివరకు చేసిన పని వల్లో ఏమో..కళ్ళు ఎర్రబారి..మగతగా వాలిపోతున్న సంధ్యను చూసి దగ్గరకు తీసుకోవాలనిపించింది శశికి. మళ్ళీ-'ఎందుకులే..పెద్దలు..సాంప్రదాయం అంటూ పురాణం విప్పుతుంది' అనుకుని ''మంచెమీద దుప్పట్లున్నాయి. వర్షం వస్తే తడుస్తాయేమో..తెస్తానాగు'' అని అటు కదిలాడు.

వెనకే వచ్చింది సంధ్య. ''బావా..బావా..నేను ఎక్కుతాను మంచె. ఎప్పుడూ ఎక్కలేదు. ప్లీజ్'' అంది గారాబంగా.

''సరే'' అని నిచ్చెన సరిగ్గా వేసి పట్టుకున్నాడు.

జాగ్రత్తగా ఎక్కుతుందో లేదో అని నిచ్చెన పట్టుకుని పైకి చూస్తున్నాడు శశి. సంధ్య సగం నిచ్చెన ఎక్కేవరకూ బాగానే ఉన్నాడు. ఆ తర్వాతే...ఆమె లంగా ఓణీ వేసుకోవడం వల్ల సహజంగానే ఆమె అందగత్తె కావడం వల్ల, చెయ్యెత్తినప్పుడల్లా స్పష్టంగా కన్పిస్తున్న ఎద ఎత్తులు, లంగా తొలిగి కనిపించే తొడలు, అంత చీకట్లోనూ మెరిసిపోతున్న పాదాలు, కనులెత్తి చూస్తున్న అతనిలో ఏదో ఆవేశం.

సంధ్య మాత్రం మొదటిసారి మంచె ఎక్కిన ఆనందంలో-అటూ ఇటూ తిరుగుతూ క్రిందికి వంగి ''బావా! ఎక్కడ పెట్టావ్?'' అడిగింది.

వంగినప్పుడు ఆమె తెల్లని నడుము, బరువుగా కిందకు చూస్తున్న ఎద శిఖరాలు..అంతే అతనాగలేకపోయాడు.

''వస్తున్నా..'' అంటూ క్షణంలో ఆమె ముందు ప్రత్యక్షమై, ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు.

చల్లని వాతావరణం, ఏకాంత సమయం, వెచ్చని కౌగిలి, అదీ మనసుకు నచ్చిన మనిషి..కాదనలేకపోతుంది. ఒక ప్రక్క ఇష్టంగానూ ''వద్దు బావా ప్లీజ్! వెళ్ళిపోదాం'' అంటూ క్రిందకు దిగబోతున్న ఆమెను వెనకనుంచి ఇంకా గట్టిగా హత్తుకుని, రెండు చేతుల్తో ఆమె అపురూపంగా మూసుకున్న అందాల్ని పట్టి నలిపేస్తూ ''సంధ్యా'' అని పిలిచాడు మత్తుగా.

''ఊ'' అంది సంధ్య.

''ఐ లవ్యూ రా''

''ఊ''

''ఐ లవ్యూ సో మచ్'' అంటూ చెవిలో గుసగుసలాడుతూ, నాలుకతో చెవిని తడిపేస్తూ ముద్దు పెట్టుకున్నాడు.

అతనలా మంద్రంగా మాట్లాడుతుంటే ''ఊ'' అంటున్న ఆమెలో ఏదో మత్తు. అతని ముఖమూ, గడ్డం, ఆమె మెడకు వీపునకు రాసుకున్నప్పుడల్లా ఏదో మైమరపు...ఎక్కడో జివ్వున లాగుతున్నట్టు! అలాగే వెనక్కు అతనికేసి వత్తుకుంది.

ఆమెలోని తేడా అర్థమై, ఆమెనలాగే ఎత్తి క్రింద పడుకోబెట్టాడు శశి.

ఓ పక్క కాదనాలని ఉన్నా ఏదో వివశత్వం. తన ఒంటి ఆచ్ఛాదనల్ని ఒక్కొక్కటే దూరం చేస్తూ, ముద్దు పెడ్తూ, నలిపేస్తూ ఏదేదో చేసేస్తున్నాడు. అయినా ఇంకా ఏదో కావాలంటూ ఎగిసి పడ్తున్న ఆమె మేనును తన శరీరంతో జోకొడ్తున్నట్టు, మకరంద ఆస్వాదనాన్ని మధురంగా గ్రోలుతూంటే పులకించిన పూవై అతన్ని ఇంకా ఇంకా అల్లుకుపోయింది సంధ్య.

అలుముకున్న చిరు స్వేదంలో ఎప్పుడు నిద్రలోకి జారుకున్నారో..ఆ ఇద్దరూ.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు శశి. వాచీ చూశాడు. తొమ్మిదవుతోంది.

నిద్రలోనే చలికి వణుకుతోంది సంధ్య. నుదుటి మీద జుట్టు సర్ది, ముద్దుపెట్టుకుని తట్టి లేపాడామెని.

లేచి అటూ ఇటూ చూసి, తనవంక చూసుకుని నమ్మశక్యం కానట్టు ''బావా'' అంది.

బట్టలు, జుట్టు సరిచేసుకుని, మౌనంగా మంచె దిగబోతున్న సంధ్యని చేయిపట్టి ఆపాడు శశి. ఆగిపోయింది. దగ్గరకు తీసుకున్నాడు. ఒదిగిపోయింది. ఏ ప్రతిఘటనా లేదామెలో.

'తప్పు చేశానా' అనిపించిందో క్షణం శశికి.

ఆ క్షణం నుంచి రెండ్రోజులైనా అతనితో మాట్లాడలేదామె.

పిచ్చెక్కినట్టుంది శశికి. ఇక లాభం లేదని ఆ వారంలోనే ఏదో ముహూర్తం ఉంటే దానికి పెళ్ళి కానిచ్చెయ్యమని అందర్నీ ఒప్పించాడు.

పెళ్ళి తంతు ముగిసి, శోభన ఘడియ రానే వచ్చింది.

పాల్గ్లాసుతో లోనికి వచ్చిన సంధ్యను అలానే చూశాడు.

ఆమెలో కొంచెం మార్పు.

''సంధ్యా మనం తప్పు చేశామని అనుకుంటున్నావా?'' అని అడిగాడు.

తలదించుకుందామె.

ఆమెనలాగే ఎత్తి మంచం మీద పడుకోబెట్టి, ఆమె ప్రక్కనే పడుకుని, కళ్ళలోకి చూస్తూ ''సంధ్యా! నేను చెప్పిందంతా విని మనం చేసింది తప్పో కాదో చెప్పు.

పెళ్ళికాకముందు అలా చెయ్యటం తప్పే. కాదని నేననను.

కానీ, మనిద్దరం బావా మరదళ్ళం. అందులోనూ ఇంకో నెల రోజుల్లో మన పెళ్ళి నిశ్చయించారు. పెళ్ళయ్యాక నలుగురూ కలిసి నిన్నిలా లోపలికి పంపి, బయట తలుపేసి 'ఆ..పని చెయ్యండి' అన్నట్టు ఇలా...ఛ! మనసుకు సంబంధించిన భావాల్ని నలుగురి మధ్యన నిలబెట్టి ఒలికించమంటే..మనసు పలకడం, స్పందించడం మరచి బిడియంతో ముడుచుకుపోతుంది. ఇంత హంగామా మధ్య ఆ భావం, ఆ ఆవేశం మనకు వస్తాయా'' అని అడిగాడు.

రావని అంగీకరిస్తున్నట్టు తలూపింది సంధ్య.

''ఫీలింగ్స్ అన్నవి అరువు తెచ్చుకున్నట్లు ఇప్పుడిలా ఫీలవ్వాలి. అప్పుడలా ఫీలవ్వాలి, ఇప్పుడు నవ్వాలి, ఇప్పుడు ఏడవాలి, ఇప్పుడు కోరిక తెచ్చుకోవాలి..అనుకుంటే అంతకంటే యాంత్రికత్వం మరోటుండదు.

మనసుకు భావాలు సహజంగా కలగాలి. కలిగినంత మాత్రాన చాలదు.

అంతే సహజంగా అవి బయటకు రావాలి. చూడు..ఇప్పుడు నీలో కొంచెమన్నా మూడ్ అన్నదుందా..లేదు.

ఇక్కడ మనం ఏకాంతంగా ఉన్నాం. ఎవరూ మనల్ని చూడడం లేదు. అయినా మనలో ఆ ఫీలింగ్ లేదు.

అదే ఆరోజు- విశాలమైన ప్రకృతి, అంత బట్ట బయలు ప్రాంతంలో...ఎంత ఆవేశమొచ్చిందో..గుర్తుందా..'' అంటూ అదోలా అడిగాడు శశి.

సిగ్గుగా అతని షర్ట్‌ను పట్టి, భుజానికి తలాన్చింది.

ఆమె పెదవులు సిగ్గుతో కూడిన నవ్వుతో సాగటం గమనించి, ''సన్నజాజి పడక..మంచెకాడ పడక..చల్లగాలి పడక'' అని పాడటం ఆపాడు.

''ఛీ..పో'' అంటూ ఆనాటి కంటే రెట్టింపు ఆవేశంతో అతన్ని మీదకు లాక్కుంది సంధ్య.

మనసులోని పొరలు తొలగిపోయాక..ఆ పందిరి మంచం మళ్ళీ 'మంచె కాడ పడక' అయ్యింది.

☆